RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 172 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | గురువారం , జూన్ 12, 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :172 | Rangareddy | Editor: Ganji Venkatesh | Thursday, June 12, 2025 | Pages:8 | Price: 3/-

## పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):

హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):



క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం

మిగతా 3 లో

## కాళేశ్వరంపై అసలు విషయాలు

# బయట పెడతా



- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూన్11(పద్మక్రాంతి):

రి తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి

మిగతా 3 లో

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు

హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):



తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ

మిగతా 3 లో

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు



- ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- అధికార వర్గాల సమాచారం

న్యూఢిల్లీ,జూన్11(పద్మక్రాంతి):

దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని

మిగతా 3 లో

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేదు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):





కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే

మిగతా 3 లో

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

- నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు
- గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):



ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## బడిగంటలు మోగే వేళ..
## సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ద..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ద కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పద్దాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు.

తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ద పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు.

12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పో-యాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసా-మని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్దితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

- **ఆందోళనలో తల్లిదండ్రులు**

**నిజామాబాద్,జూన్11(పద్మక్రాంతి):**

జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబే-లెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన సా-యిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పా-ఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు.



విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్ధు ఉ పాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎర-ువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# ప్రాధాన్యం తగ్గుతున్న గ్రంధాలయాలు



- **అందుబాటులో కానరాని పుస్తకాలు**
- **ఇంటర్నెట్ సౌకర్యం పెంచాల్సిందే**

**విజయవాడ,జూన్11(పద్మక్రాంతి):**

రానురాను గ్రంధాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్ చేసి చూ-స్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు సెరుగుతందని అంటున్నారు.

విదేశాల్లో గ్రంధాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంధాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు.తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస-్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మా-త్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉ న్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది. అనేక ఉద్యమాలకు ఇక్కడ పునాది పడింది.

# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు

## బిఆర్ఎస్ సత్తా చాటుతుందన్న ధీమా

**కరీంనగర్,జూన్11(పద్మక్రాంతి):**

స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇప్పటికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మా÷-రం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వ-యంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉ నికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరింత ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మే-యర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్ఎస్‌ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలలొ కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉ న్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలొ జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలొ బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వే-సుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉ న్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

మొదటి పేజీ తరువాయి

కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి

ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి
నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## కెసిఆర్ నిబద్ద రాజకీయనేత: హరీష్ రావు

హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):



తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

మొదటి పేజీ తరువాయి



భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెపారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం
పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# కాళేశ్వరంపై ఎందుకీ దోబూచులాట

- ఓపెన్ కోర్టును ఎందుకు వద్దన్నారో చెప్పాలి
- చైనాలో అయితే వెంటనే ఉరితీసేవారు
- 30వేల కోట్ల ప్రాజెక్టుకు లక్ష ఖర్చుచేస్తారా
- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

న్యూఢిల్లీ,జూన్11(పద్మక్రాంతి):



మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఇప్పటి వరకు విచారణకు వచ్చిన అందరూ కమిషన్ ముందు ఓపెన్ కోర్టులో సమాధానాలు చెప్పారని... కేసీఆర్ కమిషన్ ముందు ఎందుకు వన్ టు- వన్ అడిగారో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అసలు ప్రభుత్వానికి కుట్ర చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ అని అన్నారు. తెలంగాణను అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి 48 లక్షలు ఎకరాలకు నీళ్లు అందించినట్టు వారు చేబితే సమర్థించే వాళ్ళమన్నారు. కమిషన్ ముందు వన్ టూ వన్ మాత్రమే సమాధానం చెప్తానని కేసీఆర్ ఎందుకు అన్నారని.. వన్ టూ వన్ మాట్లాడాల్సిన అవసరం ఎందుకొచ్చిందో కేటీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టు చైనాలో కట్టి ఉంటే ఉన్నతమైన అవార్డు వచ్చేదని కేటీఆర్ అంటున్నారని.. చైనాలో ఇలాంటి ప్రాజెక్టు కేసీఆర్ కట్టి ఉంటే ఈరోజు ఆయన్ను ఉరి తీసేవారని వ్యాఖ్యలు చేశారు. రూ. 30 వేల కోట్లు అయ్యే ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. చైనాలో ఇలాంటి కమిటీ వేస్తే రెండు రోజుల్లో కేసీఆర్‌ను ఉరి వేసేవారన్నారు. కేసీఆర్‌కు ఏ దేశంలో అత్యున్నత అవార్డు ఇస్తారో చెప్పాలన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్లో గతంలో కంటే ఈసారి వడ్లు ఎక్కువగా కొనుగోలు చేశామన్నారు. కేసీఆర్ హయాంలో ఎప్పుడు సన్న బియ్యం తినిపించలేదన్నారు. అధికారం కోల్పోయిన బాధ బీఆర్ఎస్ నేతల్లో ఉందన్నారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'మీ ఇంట్లో మీ మీరు పంచాయతీలు పెట్టు-కున్నట్టు- డ్రామా' చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లులు, రాష్ట్రంలో సన్న బియ్యం, భూ భారతి వంటి బ్రహ్మాండమైన పథకాలు వచ్చాయన్నారు. ప్రజలను డైవర్షన్ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పరిపాలించి కట్టిన ప్రాజెక్టు కూలిపోయిందని అన్నారు. నిజాం సాగర్, కడియం ప్రాజెక్ట్, లోయర్ మానేరు, సింగూర్ డ్యాం కాంగ్రెస్ హయాంలో కట్టాం ఎక్కడ కూలిపోలేదని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయిందన్నారు. కక్షయ సాధింపుల కోసం ఈ కమిషన్‌ను తీసుకురాలేదన్నారు. కేసీఆర్‌కు అత్యున్నత పదవి కావాలని అనుకుంటే కమిషన్లకు కక్కుర్తి పడకుండా ఉండాల్సిందని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిట్టడం తప్ప కేటీఆర్ చేసింది ఏమీ లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

ములుగు,జూన్11(పద్మక్రాంతి):



గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.
కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాలేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాలేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాలేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాలేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాలేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాలేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## కెసిఆర్ కు మద్దతుగా బోడుప్పల్ బిఆర్ఎస్ శ్రేణులు

మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ కు సంఘీభావం



మేడిపల్లి,పద్మక్రాంతి:

కాళేశ్వరం కమిషన్ నోటీసులకు సమాధానం చెప్పేందుకు బి ఆర్ కే భవన్ కు కెసిఆర్ విచారణకు వెళ్తున్న నేపథ్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, బి ఆర్ ఎస్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్,రామచంద్రారెడ్డి,కొత్త రవి గౌడ్, శ్రీధర్ గౌడ్,కే నరసింహ,కుమార్ ఉప్పరి విజయ్,తదితరులు పాల్గొని కెసిఆర్ కు సంఘీభావం తెలిపారు.

## కెసిఆర్ కు మద్దతుగా పీర్జాదిగూడ బిఆర్ఎస్ శ్రేణులు

- కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు హాజరైన కెసిఆర్
- జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నేతల సంఘీభావం





మేడిపల్లి,పద్మాక్రాంతి:

కాళేశ్వరం కమిషన్ నోటీసులకు సమాధానం చెప్పేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్కే భవన్ కు వెళ్తున్న నేపథ్యంలో వారికి మద్దతుగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ కు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు,భారీగా తరలి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు దొంతరి హరిశంకర్ రెడ్డి, కొల్లూరి మహేష్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ప్రభు,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూమిని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నం

- మాపై అసత్య ఆరోపణలు మానుకోవాలి...

మాడ్గుల జూన్ 11 (పద్మక్రాంతి):



మాడ్గుల మండలంలోని ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన కొప్పుల జంగయ్య,బన్నె పర్వతాలు గత కొన్ని సంవత్సరాల క్రితం సర్వే నెంబర్ 479లో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఒక్కొక్కరం నాలుగు గుంటల భూమిని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకుంటున్నామని వారు చెపా-ప్రరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ భూమిని కొనుగోలు చేసి మాకు ఇల్లు లేక నిర్మించుకుంటుంటే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఓర్వలేక మా మీద కక్షగట్టి లేనిపోని ఆరోపణలు చేయడం వారికి తగదని వారన్నారు. మేము దౌర్జన్యంగా, అన్యాయంగా,అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదని వారు వాపోయారు. మాపై లేనిపోని ఆరోపణలు చేసే ముందు మీరు చేసే పనులపై పునరాలోచించుకోవాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఖబర్దార్ అని హెచ్చరించారు.

## అంగన్వాడి ల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట



పద్మక్రాంతి, జూన్ 11(యాచారం):



మండల పరిధిలోని నంది వనపర్తి , నానక్ నగర్ అంగన్వాడి కేంద్రాలలో ఇబ్రహీంపట్నం ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సిడిపిఓ అధ్వర్యంలో సూపర్వైజర్స్ పరివేక్షణలో అంగన్వాడీ టీచర్స్ బుధవారం అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమం ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేస్తూ, "అంగన్వాడి ముద్దు ప్రైవేట్ వద్దు "అంటూ నినాదాలతో తల్లులు పిల్లల తో ర్యాలీ నీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ తులసి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా సమగ్రాభివృద్ధి ఉంటుందని, కావున ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో " మెనూ" లో భాగంగా ప్రతి బుధవారం ఎగ్ బిర్యాని ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ఎం రమణ, అంగన్వాడి టీచర్స్ సువర్ణ, అండాలు, సుజాత, వసంత, విమల,అంగన్వాడి ఆయాలు ,ఆశ వర్కర్లు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రజలకు "తప్పనున్న వరద తిప్పలు"





- కాంగ్రెస్ నేతల చొరవతో ఎస్ ఎన్ డి పి పనులు పున:ప్రారంభం
- ఫలించిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నేతల కృషి
- యుద్ధ ప్రాతిపదికన ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేసేందుకు చర్యలు
- పీర్జాదిగూడ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి

మేడిపల్లి,పద్మకాంతి:

వర్షాకాలం వచ్చిందంటే వరద నీటితో సహవాసం చేస్తూ బిక్కుబిక్కున గడిపే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరనున్నాయి. బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూ-సీనదిలో కలిసేందుకు సుమారు 110 కోట్ల రూపాయల నిధులతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ ఎన్ డిపి పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పీర్జాదిగూడ ప్రజలకు ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిద్ధమైంది. పీర్జాదిగూడలో ఎస్ ఎన్ డి పి పనులను పునః ప్రారంభించింది. అదేవిధంగా నిరుపేదల సొంతింటి కలను నె-రవేర్చాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎన్నికైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం పీర్జాదిగూడ కార్పొరేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నిలబెట్టుకుంటుందని,మహిళల కోసం గృహలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తూ,య-ువకుల కోసం రాజీవ్ యువ వికాసం,నిరుద్యోగుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు,నిరుపేదల సొంతింటి కలలు సహకారం చేసేందుకు ఇందిరమ్మండ్ల పథకాలను పారదర్శకంగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని తుంగతుర్తి రవి అన్నారు. ముఖ్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద నీటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేసి శాశ్వతంగా పరిష్కరిస్తుందని,గత ప్రభుత్వం ప్రజల కష్టాలను విస్మరించి ఎస్ ఎన్ డి పి పనులను గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజలకు ఇచ్చిన మాట



కోసం..ప్రజల సంక్షేమం కోసం ఎస్ ఎన్ డి పి పనులు పునః ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎస్ ఎన్ డి పి పనులు తిరిగి ప్రారంభం అవ్వడానికి కృషి చేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,పీర్జాదిగూడ మాజీ మే-యర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వ-రరావు,ఎస్ ఎన్ డి పి ప్రత్యేక అధికారులకు, ఏఈ,ఈడీలకు,ఇతర అధికారులకు, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లకు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులకు, సీనియర్ నాయకులకు,మహిళా నేతలకు, డివిజన్ ఇన్చార్జిలకు,పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తుంగతుర్తి రవి అన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి





- బీజేఎంసీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- 7కోట్ల 29లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రకాష్ గౌడ్

పద్మక్రాంతి,జూన్ 11 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస-్తున్నామని, ప్రతీ మున్సిపాలిటీ డివిజన్ లో అవ-సరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ లో రూ.729.05 లక్షల అభివృద్ధి పనులకు డివిజన్ నెంబర్ 2,3, 5, 6,7, 13, 14 వ డివిజన్లలో వివిధ కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కమిషనర్ బి. శరత్ చంద్రతో కలిసి శంకుస్థాపలు చేశారు. వివిధ కాలనీ లలో రూ.729.05 లక్షలతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు నూతన సీసీ రోడ్లు అభివృద్ధి పనులను ఆయన ప్రారంబించారు.

కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో 2 కోట్ల 30 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది. పద్మ శ్రీ కాలనీ ,నరసా రెడ్డి మరియు ఫిఅండ్ టీ కాలనీ లో 1 .75 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. 55 లక్షలతో డ్రైనేజ్ లైన్ వ్యవస్థ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పిఎన్టి కాలనీ నర్సారెడ్డి కాలనీ పద్మశ్రీ హిల్స్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోడ్డు వైడనింగ్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వే-స్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి. యాదయ్య అసిస్టెంట్ ఇంజనీర్ వి. రాజ్ కుమార్,బి జె ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు సాగర్, తలారి చంద్రశేఖర్, పద్మావతి పాపయ్య యాదవ్, షాపురం శ్రీనాథ్ రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, మాజీ కోఆప్షన్ నెంబర్లు మలాకిరత్నం, సీనియర్ నాయకులు గోకరి సురేష్ గౌడ్, విష్ణు సయ్యద్ ఖాజా, గణేష్, ప్రేమ్ కుమార్, భద్రమోని శ్రీనివాస్, సుమన్ గౌడ్, నదీమ్, హరీష్ గౌడ్, పలువురు మాజీ కార్పొరేటర్లు , కో ఆప్షన్ సభ్యుల ,పార్టీ నేతలు కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఘన స్వాగతం పలికిన

# మాజీ కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్ రెడ్డి





పద్మక్రాంతి,జూన్ 09 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్య అతిథులుగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఘన స్వాగతం పలికారు. హర్ష కాలనీలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు వస-్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కాలనీ ప్రధాన రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా 6 జెసిపి వాహనాలను ఏర్పాటు చేసి జెసిపిల పైన ఉన్న వారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పైన ఎర్ర గులాబీల పూల వర్షం కురిపించారు. ఇది చూపరులను ఎంతగానో ఆకర్షించింది. ఈ దృశ్యం ఆ సమయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను కట్టిపడేసింది. అంతకుముందు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాలనీలోకి అడుగుపెట్టగానే బాణాసంచ కాల్చి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్రగా వెళ్లి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాలనీ మహిళలంతా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శరత్చంద్ర, డిప్యూటీ ఈ ఈ జి.యాదయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ వి. రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ జి.వెంకట్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, బి జె యం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి,మాజి కార్పొరేటర్లు షాపురం శ్రీనాథ్ రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సంతోష్ కుమారి, తలారి చంద్రశేఖర్, అస్లాంబిన్ అబ్దుల్లా, సాగర్, మాజీ కోషన్ నెంబర్ మాలాకి రత్నం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల యాదిరెడ్డి, గోకరి సురేష్ గౌడ్, కోరివి గణేష్, ప్రేమ్ కుమార్, రాజిరెడ్డి, పాపయ్య యాదవ్, నదీమ్, సయ్యద్ ఖాజా,భద్రమోని శ్రీనివాస్,కట్ట విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గురువారం, జూన్ 12, 2025

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

తెలుగు దినపత్రిక

## మాడుగుల బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

మాడుగుల, జూన్ 11 (పద్మక్రాంతి)



భారతీయ జనతా పార్టీ సంస్థాగత నూతన కార్యవర్గం ఎన్నికలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మాడుగుల మండల బిజెపి నూతన కార్యవర్గం పదాధికారులను నియమించడం జరిగింది. నియమకలకు సంబంధించిన లిస్టును బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నల్లకాసుల పెద్దయ్య యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దండ శ్రీను గౌడ్ విడుదల చేశారు.

ఉపాధ్యక్షులుగా:-1) ఎర్కలి కాటం గౌడ్,2)%ూ% జంగయ్య 3) కదారి జంగయ్య యాదవ్ 4) ఈర్లపల్లి మధు.

ప్రధాన కార్యదర్శులుగా:-1) మెట్టు శ్రీనివాస్ గౌడ్,2) హరీష్ రెడ్డి.

కార్యదర్శులు:-1) మాదాసు వెంకటయ్య 2) గజ్జ నిరంజన్ 3) విష్ణు యాదవ్ 4)%ణ% శ్రీనివాస్

కోశాధికారి:-1) ఉడుతల రమేష్ గార్లను మరియు సభ్యులను నియమించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధిష్టానానికి మరియు కల్వకుర్తి నియోజక వర్గం ముద్దు బిడ్డ, బిజెపి సీనియర్ నేత, మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సదాలక్ష్మి కి ఘన సన్మానం





పద్మక్రాంతి,జూన్ 11 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

టీపీసీసీ నూతన కార్యదర్శిగా నియమితులైన శ్రీను గౌడ్ ను,సదాలక్ష్మిని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అభినందనలు తెలియచేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పాటు నరేందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, శేఖర్ యాదవ్ శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ యాదవ్,మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 న జాతీయ మెగా లోక్ అదాలత్.

- కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

పద్మక్రాంతి, జూన్ 11, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:



ఈనెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ కోరారు. కక్షలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బులు వృథా చేసుకోవద్దని, చిన్న చిన్న కేసుల విషయంలో కోర్టుల నడుమ కక్షలు పెంచుకోకుండా రాజీ మార్గాన్ని అవలంబించాలన్నారు. లోక్ అదాలత్‌లో రాజీపడ్డ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన నిర్వహణ, రోడ్డు ప్రమాదాలు, చిన్న చిన్న దొంగతనాలు, వైవాహిక వివాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ బిల్లులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు మొదలైనవన్నీ పరిష్కరించవచ్చునని తెలిపారు. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు కానీ, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు అనే నానుడిని ఉదహరిస్తూ, ఎలాంటి కక్షలతోనూ శాశ్వత పరిష్కారం సాధ్యం కాదన్నారు. రాజీ ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, కానిస్టేబుళ్లు కోర్టు డ్యూటీలో భాగంగా ఉండి, రాజీ పడదగిన కేసుల్ని గుర్తించి, ఇరుపక్షాలను కౌన్సిలింగ్ ద్వారా రాజీ చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి బాధితుడు వినియోగించుకుని శాంతియుత పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

## అంగన్వాడీ లో ఎగ్ బిర్యానీ ప్రారంభం.



పద్మక్రాంతి, జూన్ 11, మిడ్జిల్:

మిడ్జిల్ మండలంలోని మంగలిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని లాక్య తండా అంగన్వాడి కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని మంగలిగడ్డ తండా గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాసులు నాయక్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రంగమ్మ, సీతారామ్, అమర్సింగ్, సిఆర్పి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు ఆచూకీ లభ్యం.

పద్మక్రాంతి, జూన్ 11, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:



మిడ్జిల్ మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బాలుడు సమీర్ తప్పిపోయిన విషయం తెలిసిందే. గత 2024 లో గ్రామం నుంచి వెళ్ళిపోయాడు. మిడ్జిల్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు అయింది, బుధవారం రోజు బాలుడు బెంగళూరులో ఆచూకీ లభించగా అక్కడి నుంచి పోలీసులు, బంధువులు తీసుకొచ్చారు. బాలుడిని అతని తల్లికి అప్పగించారు.

## వినూత్న శిక్షణ పద్ధతులతో వినియోగదారులకు

# మెరుగైన సేవలు అందించాలి

- ట్రైనీ ఉద్యోగులకు అవగాహన కల్పించాలి
- టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ వై కే రావు



పద్మక్రాంతి,జూన్ 11 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

సహకార క్రెడిట్ నిర్మాణంలో వివిధ సేవా రంగాలను అధ్యయనం చేయాలని, వినూత్న శిక్షణ పద్ధతులతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు,ట్రైనీ ఉద్యోగులకు అవగాహన కల్పించాలని టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ వై కే రావు అన్నారు.సిటిఐ రాజేంద్రనగర్‌లో బుధవారం జరిగిన ప్రాజెక్ట్ మానిటరింగ్ కమిటీ సమావేశం నాబార్డ్ సిజిఎం బి. ఉదయ భాస్కర్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ వై కే రావు, హైదరాబాద్ సిటీఐ డైరెక్టర్, వరంగల్ డీసిసిబిలు, సిఈఓలు, మరియు నాబార్డ్%డ% టిజిసిఎబి-సిటిఐ యొక్క ఇతర సీనియర్ అధికారులతో కలిసి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిజిఎం నాబార్డ్, సిటిఐ పనితీరును సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో సహకార నిర్మాణం (క్రెడిట్ మరియు నాన్-క్రెడిట్ రెండూ) కోసం శిక్షణ మాడ్యూల్‌లను తగిన విధంగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలను ఈ సమావేశంలో టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. కే.రావు సూచించారు. 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా పాటిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. నాబార్డ్ మూలధన సహాయంతో సిటిఐ కొనుగోలు చేసిన ట్రైనీ తరగతి గది పరికరాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు.సహకార క్రెడిట్ నిర్మాణంలో వివిధ సేవా రంగాలను అధ్యయనం చేయాలని మరియు వినూత్న శిక్షణా పద్ధతుల ద్వారా కస్టమర్లకు మెరుగైన సేవలను అందించడానికి ట్రైనీ ఉద్యోగులకు అవగాహన కల్పించాలని టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ వై కే రావు సిటిఐకి సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే

# పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి
- కోడిచెర్ల తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన హరినాథ్ రెడ్డి
- సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారుల





కొత్తూరు, 11 జూన్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ది పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి చేతులమీదుగా భూమిపూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొదటి విడతలో ఇల్లు మంజూరు కాని వారికి తరువాత ఖచ్చితంగా మంజూరు అవుతుందని ఎవరు ఆందోళన చెందొద్దని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన పార్టీలకు అతీతంగా సంవత్సరం లోపే డబుల్ బెడ్ రూమ్ల ఇల్లు ప్రక్రియ ప్రారంభించడం చాలా సంతోషమని దీనివలన పేదలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు నాయక్, సామ్యా నాయక్, దేవేందర్, భాస్కర్ నాయక్, రాంసింగ్ నాయక్,తండా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



పద్మక్రాంతి, జూన్ 11(యాచారం):

భూ భారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని మండల డిప్యూటీ తహశీల్దార్ కీర్తి సాగర్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామ పంచాయతీ ఆవరణలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రైతులకు భూమి సమస్యలు ఉన్న ఫిర్యాదులను పరిశీలించారు.రైతులకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రైతులు సంబంధించిన సమస్యల్ని నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, ముడెడ్ల వెంకట్ రెడ్డి, జోగి రెడ్డి, నెర్రె శ్రీశైలం, భాష,ఆర్ ఐ మురళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల ఇంట పండుగ వాతావరణం రావాలి.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట్ల ఆంజనేయులు.

పద్మక్రాంతి, జూన్ 11, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



విస్తారమైన వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు నిండి రైతన్నల భూముల్లో సమృద్ధిగా పంటలు పండి సంతోషంతో అన్నదాతల ఇంట పండుగ వాతావరణం నెలకొనాలని మిడ్జిల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట్ల ఆంజనేయులు కొనియాడారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. అన్నదాతల పదివేళ్ళు మట్టిలోకి పోతేనే ఐదు వేళ్ళు నోటిలోకి వెళుతాయన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని కోట్ల ఆంజనేయులు పేర్కొన్నారు, రైతన్నలు, రైతు కూలీల అభ్యున్నతికి నవశకానికి నాంది పలుకుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఏకపక్షంగా వ్యవహరించి అక్రమ కేసులు పెట్టిన సీఐ పై చర్యలు తీసుకోవాలి.

- బిజెపి నాయకులకు వత్తాసు పలుకుతూ కేసులు నమోదు.
- ఎద్దును కోస్తే అవును కోశారని దుష్ప్రచారం చేసిన బీజేపీ నాయకులు.
- ఆరోపించిన మహేశ్వరం మండలం, నాగారం ముస్లింలు.
- పార్టీలలో ఇక కొనసాగమని హెచ్చరించిన ముస్లింలు.

మహేశ్వరం, జూన్ 11,(పద్మక్రాంతి ప్రతినిధి):



ముస్లిం యువకులపై ఏకపక్షంగా మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు అక్రమ కేసులు నమోదు చేశారని నాగారం మైనార్టీ కమిటీ పెద్దలు ఉస్మాన్, లతీఫ్ ఖాన్, ఎండి. జహంగీర్ ఖాన్ లు ఆరోపించారు. బుధవారం మహేశ్వరం మండలంలోని నాగారం వ్యవసాయ క్షేత్రంలో అన్ని గ్రామాల ముస్లిం కమిటీ నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు... బక్రీద్ పండుగ సందర్భంగా కుర్బాణిలో భాగంగా నాగారం వ్యవసాయ క్షేత్రంలో ఒక ముస్లిం కుటుంబం ఎద్దును కోయడం జరిగింది. గ్రామంలోని బిజెపి నాయకులు కుండె వెంకటేష్, కుండె కుమార్, ఘనపురం మహేందర్ లు మా వర్గాన్ని టార్గెట్ చేస్తూ అవును కోశారని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారని వారు విమర్శించారు. వీరికి సీఐ తోడై ముస్లిం చిన్నారులు 6 గురిపై కేసు నమోదు చేశారని ముస్లిం నాయకులు ఆరోపించారు. ఎద్దును కోసే ఫోటో, వీడియో మా పిల్లలు తెలియక వాట్సాప్ లో పెట్టారని, ఆవిషయం మాకు చెపితే వారికి బుద్ధి చెప్పేవారమని, లేకుంటే సీఐ పెద్ద మనసుతో ఇరువురి పెద్దల సమక్షంలో మాట్లాడితే పోయే సమస్యను పెద్దగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని బిజెపి నాయకులు అన్ని సోషల్ మీడియాలో ఎద్దుకు బదులు ఆవు (గోమాత)ను కోశారని వైరల్ చేసి వందల మందితో ముస్లిం కుటుంబంపై దాడికి పాల్పడ్డారన్నారు. గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి అన్నదమ్ముల్లా ముస్లింలు, హిందువులం కలిసి, మెలిసి ఉంటున్నామని అన్నారు. మా చిన్నారులు సోషల్ మీడియాలో పెట్టిన విషయం పట్టించుకున్నారు. కానీ బిజెపి నాయకులు సోషల్ మీడియాలో దుర్భశలాడిన వీడియోలు, మా మతంపై రెచ్చగొట్టిన వీడియోలు వైరల్ చేసినవి చూపించినా సీఐ పట్టించుకోలేదన్నారు. బిజెపి నాయకులు మావర్గాన్ని టార్గెట్ చేయడం ఒక ఎత్తైతే సీఐ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ముస్లింలను దుర్భాషలాడాడని, ముస్లిం పెద్ద మనిషి పై చేయి చేసుకున్నాడని ఆరోపించారు. ఒక వర్గాన్ని దృష్టిలో పెట్టుకుని మా యువకులపై కేసులు పెట్టినందుకు సీఐపై మహేశ్వరం, శంషాబాద్, మండల, జిల్లా మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అదేవిధంగా మాపై దుష్ప్రచారానికి పాల్పడిన నాయకులపై అన్ని పార్టీల పెద్దలకు ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు.

**పార్టీలకు దూరం.**

తమకు అన్యాయం జరిగినప్పుడు పట్టించుకొని పార్టీలలో ఉండడం సబబు కాదని నిర్ణయించుకున్నామని మహేశ్వరం మండల ముస్లిం నాయకులు బైకాట్ చేస్తున్నామని హెచ్చరించారు. తమకు అన్యాయం జరుగుతున్నా చూసి చూడనట్లు నాగారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు పట్టించుకోలేదని, స్థానిక నాయకులకు ఫోన్ చేసిన స్పందించలేదని ముస్లింలు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లలేదని విమర్శించారు. ఓట్లున్నప్పుడు మమ్మల్ని రబ్బర్ స్టాంపులా వాడుకునే పార్టీలలో ఇక కొనసాగమని హెచ్చరించారు. అధికంగా బిఆర్ఎస్ లోనే ఉన్నామని ముస్లిం మత పెద్దలు సూచించారు. చివరికి మా కార్యకర్త ఒకరు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి విషయం చెప్పగా తుక్కుగూడ మున్సిపాలిటీ నుంచి మైనార్టీ నాయకుడు నాసర్ ఖాన్ పంపించారన్నారు. వారిని సముజాయించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమావేశంలో మహేశ్వరం మండల ముస్లిం నాయకులు, శంషాబాద్ మండల ముస్లింలు ఉన్నారు.

గురువారం , జూన్ 12, 2025

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## విద్యార్థి సంఘం నాయకుడికి ఘన సన్మానం

**రామకృష్ణాపూర్ జూన్ 11 (పద్మక్రాంతి):**



జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణాపూర్ పట్టానికి చెందిన పూరెళ్ల నితీష్ కుమార్ మంగళవారం నియామకమైన సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆయనను బుధవారం ఘనంగా సన్మానించింది. అసోసియేషన్ సభ్యులు ఆయనకు శాలువా కప్పి, పుస్తకాన్ని అందించి అభినందించారు. గతంలో పి డి ఎస్ యూలో జిల్లా కోశాధికారిగా, టీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా కోకన్వీనర్ గా,ఎన్సిపి పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా విద్యార్థులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని అసోసియేషన్ సభ్యులు ఆయనకు సూచించారు. అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ డా. రాజలింగు మోతె, సభ్యులు ఎం.డి పాషా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి: ఎబివిపి.

- బీజేపీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ మేనేజర్ కు వినతి.



**మహేశ్వరం, జూన్ 11, (పద్మక్రాంతి ప్రతినిధి):**

విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్ డిమాండ్ చేశారు.

బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమేనని విమర్శించారు. ఫ్రీ బస్ కారణంగా సరిపడ బస్ లు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. సరిపడ బస్ లు నడపడం చేత కానీ అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం కావడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎబివిపి గతంలో అనేకసార్లు విద్యార్థులు ఎక్కువ ప్రయాణించే దారుల్లో బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసినా ప్రభుత్వానికి కనీస చిత్తశుద్ధి లేక విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు.

ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ బస్ హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేయటానికే విద్యార్థుల మీద భారం మోపుతోందని ఎబివిపి భావిస్తుందన్నారు. చార్జీలు పెంచితే విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్ళే అవకాశం తగ్గిపోతుందని, అధికారులు బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని విద్యార్థులకు పాత బస్ పాస్ చార్జీలే కొనసాగించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ దొంతగోని శివ కృష్ణ,

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పయ్యంశెట్టి జగదీష్ పటేల్, రాష్ట సోషల్ మీడియా కో కన్వీనర్ మైలారం పవన్, వీరపట్నం నగర కార్యదర్శి రుద్రపెల్లి మహేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న బస్సు

- ముగ్గురు వ్యక్తుల మృతి

**రంగారెడ్డి,జూన్11(వార్త నివేదన):**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడుగురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన జాతి మరింత జాగృతం కావాలి

- గిరిజన పుస్తకావిష్కరణలో కోదండరామ్

**హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):**



గిరిజన జాతి మరింత జాగృతం కావాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 1961లో నాటి జనాభా గణన సందర్భంగా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పుస్తకాన్ని తెలుగులో ప్రొఫెసర్ జాటోత్ రాజారాం, ఆంగ్లంలో ముదావత్ రామునాయక్ అనువదించారు.

'1961లో బంజారా గిరిజనుల జీవనం' పుస్తకాన్ని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు 1961లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. బంజారాల జీవితాన్ని ప్రతిబింబించే ఆనాటి గిరిజనుల జీవన స్థితిగతులపై రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ ను నేటితరాలకు ఉపయోగపడేలా తెలుగులో అనువదించడం అభినందనీయ మన్నారు. గిరిజన జాతి జాగృతం కోసం ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తక ప్రతులను ప్రభుత్వ అధికారులకు అందజేయాలని, అప్పుడు బంజారా గిరిజనుల జీవనం, వారి సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలుస్తాయని అన్నారు. కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధి డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్, ప్రేమ్‌చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సన్ సిటిలో ప్రారంభమైన క్లింకరా ఇంటర్నేషనల్ స్కూల్

### ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,రాజాసింగ్





**పద్మక్రాంతి,జూన్ 11 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సన్ సిటీ యందు అధునాతన సౌకర్యాలతో నూతనంగా క్లింకరా ఇంటర్నేషనల్ స్కూల్ బుధవారం ప్రారంభమైంది. ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, హైదరాబాద్ జిల్లా గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి హాజరై నూతన భవనాన్ని స్కూల్ డైరెక్టర్లు కాపూరి రవికుమార్,శైలేందర్ సింగ్, రవీందర్ సింగ్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మరో అతిథి అయిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ క్యాబిన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,రాజాసింగ్ లో మాట్లాడుతూ...... విద్యార్థులకు నాణ్యతతో కూడిన మెరుగైన విద్య బోధన గావించాలన్నారు. పేద మధ్యతరగతి సామాన్య ప్రజల పిల్లలు చదువుకునేలా తక్కువ ఫీజులతో సేవ భావంతో విద్య బోధన అందుబాటులో ఉంచి, అందరి మన్ననలు పొందాలన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులకు మంచి విద్య బోధన భావించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఇక్కడి ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ రాజసింగ్ లను, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శరత్ చంద్రలను ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్లు కాపూరి రవికుమార్, శైలేందర్ సింగ్, రవీందర్ సింగ్ లు శాలువాతో ఘనంగా సన్మానించి పూలబొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బిజిఎంసి అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు బి.గాలయ్య,మాజీ కార్పొరేటర్లు సంతోష్ కుమారి, పద్మావతి పాపయ్య యాదవ్, షాపురం శ్రీనాథ్ రెడ్డి, సాగర్, తలారి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ చేవెళ్ల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ప్రభావం పిల్లల ఆరోగ్యంపై, వారి భవిష్యత్తు విద్యపై ఎంతో ఉంది

- సిడిపిఓ కవిత

**పద్మక్రాంతి,జూన్ 11 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**



అంగన్‌వాడీ కేంద్రాల ప్రభావం పిల్లల ఆరోగ్యంపై, వారి భవిష్యత్తు విద్యపై ఎంతో ఉందని సిడిపిఓ కవిత అన్నారు. జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్, శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలో మంగళవారం "అమ్మ మాట... అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి, తల్లుల పాత్రను గుర్తించేందుకు, బాలల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెట్టేందుకు ఐసీడీఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ, శారదా కలిసి హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల ప్రభావం పిల్లల ఆరోగ్యంపై, వారి భవిష్యత్తు విద్యపై ఎంతో ఉంటుంది. మాతృభాషలో మొదటి దశ విద్యను ఇవ్వడం, పోషకాహారం అందించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి బీజాంశం వేయబడుతుందన్నారు. ఈ తరహా కార్యక్రమాలు తల్లుల్లో, స్థానిక మహిళల్లో, యువతలో చైతన్యం కలిగిస్తాయన్నారు. అంగన్‌వాడీలను శక్తివంతంగా ఉపయోగించుకునే బాధ్యత సమాజం పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా స్థానిక నాయకుడు బొల్ల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ...అంగన్‌వాడీ కేంద్రాలు బాలల అభివృద్ధికి ఆధార శిలలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు కేవలం ఉపాధ్యాయులు మాత్రమే కాదు, వారు సమాజాని మార్గదర్శకులు కూడా అని వారు అన్నారు. వారికి ప్రభుత్వం, ప్రజలు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అలంకరణలు, విద్యాప్రదర్శనలతో కూడిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తల్లుల భాగస్వామ్యం, పిల్లల ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. ఈ కార్యక్రమంలో పద్మశాలిపురం అంగన్‌వాడీ కేంద్రం టీచర్ సునీత, పద్మశాలిపురం-1 టీచర్ కూడికల రాజేశ్వరి, పద్మశాలిపురం-2 టీచర్ టీ. వెంకటమ్మ, బాబుల్ రెడ్డి నగర్ సెంటర్-1 టీచర్ కనకవ్వ (లక్ష్మి), సెంటర్-2 టీచర్ అనితలు తమ కేంద్రాల్లో పిల్లలతో అనేక సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమన్వయంతో, పిల్లలు తల్లులచే ఆరోగ్య నినాదాలతో కూడిన ర్యాలీలు చేపట్టారు. పద్మశాలిపురం మరియు బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో వీధివీధిగా ప్రభాత ర్యాలీ నిర్వహించి స్థానికులకు అంగన్‌వాడీ సేవలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ఆయలు ఎ. లక్ష్మి, సి హెచ్ మంగదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కు మద్దతుగా షాద్ నగర్ నుండి బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు

- కాంగ్రెస్ కక్ష కట్టి వేధింపులకు దిగడం సరికాదు
- కాళేశ్వరం ప్రాజెక్టు చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయింది
- లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది
- బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్
- కాళేశ్వరం ప్రాజెక్టు విచారణకు హాజరవుతున్న అధినేత

**షాద్ నగర్, 11జూన్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):**



మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అపర భగీరథుడని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణకు హాజరవుతున్న అధినేత కేసీఆర్ కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సూచన మేరకు నియోజకవర్గ నేతలు వై. రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్కే భవన్ కు బయలుదేరిన సందర్భంగా మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీలు లేక, త్రాగునీలు లేక హరిగోశపడ్డ తెలంగాణ ప్రజలకు అండగా నిలుస్తూ, స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల కలను నెరవేర్చిన మహానుభావుడు, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సారథి కెసిఆర్ అని కొనియాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఇంజనిర్ల, రిటైర్డ్ ఇంజనీర్ల పూర్తి సలహాలు సూచనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, తెలంగాణలోని లక్షల ఎకరాలకు సాగునీ అందిస్తుంటే, అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టి, బీఆర్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకొని తప్పుడు ప్రచారాలకు తెరలిపిందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పనితీరు, ఫలితాలను చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయిందని, తెలంగాణ రైతాంగం హర్ష-స్తుంటే కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టు నిర్మాణంపై కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టు పలితాలను చూడకుండా అవినీతికి పాల్పడ్డారంటూ విష ప్రచారానికి తె-రలేపి, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండపడ్డారు. విచారణ పేరుతో కేసీఆర్, హరీష్ రావు, ఇతర మాజీ ఉన్నతాధికారులను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితం ఏంటిదో మన ప్రజలకు,రైతులకు తెలుసని చెప్పారు. విచారణకు హాజరవుతున్న అధినేత కేసిఆర్ కు మద్దతుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన రైతులకు, పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్నది మన ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం తిప్పి కొట్టి ప్రజల పండగ ఉండవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. వందలాది మంది కార్యకర్తలు, రైతులు షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి బీఆర్కే భవన్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాధవి గోపాల్ గౌడ్, సోమ్లా నాయక్, మాదారం నరసింహ గౌడ్,అనిత శ్రీనివాస్ గౌడ్,అన్ని మండలాల పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు బోధన జరగాలి

### శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్

**పద్మక్రాంతి,జూన్ 11 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**



జూన్ 12 న పాఠశాలలు ప్రారంభం నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండే విధంగా, ఈ ఏడాది మెరుగైన ఫలితాలు, సౌకర్యాలు,నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మండల విద్యా శాఖాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. శంషాబాద్ మండలం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ....ఇప్పటికే పాఠశాలల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా చక్కని వాతావరణం ఉండేలా, విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా ఫర్నిచర్, సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకున్నమన్నారు.

ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలని చేర్పించేందుకు మే నెల నుండే ప్రతి శుక్రవారం నుండే గ్రామాల్లో ప్రచారం చేపట్టామన్నారు. ఇప్పటికే ప్రజలు ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లి పాఠశాలల్లో చేర్పించాలని కోరడం జరిగిందని, జూన్ 6 తేదీ నుంచి ప్రభుత్వ బడుల్లో పిల్లలని చేర్పించేందుకు ఇంటి ఇంటికి వెళ్లి పాఠశాలల్లో చేర్పించి కార్యాచరణ అనుగుణంగా ఉపాధ్యాయులను సంసిద్ధం చెశామని ఆయన అన్నారు. వీటితో పాటు అంగన్వాడీ లో చదివిన పిల్లలు అందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు ,జరుగుతున్న విద్యా బోధన గురించి వివరించి గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరే విధంగా కృషి చేస్తున్నాము అని అన్నారు. అన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ఈ ఏడాది విద్యా ప్రమాణాలు మెరుగుదలతో పాటు,మెరుగైన ఫలితాలు సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్ లకు బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు. పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండే విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. 2025..2026 నూతన విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడం,నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే కృషి చేయడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులను సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు. అన్ని విభాగాల్లో విద్యార్థులను మెరుగ్గా తయారు చేయడం లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్కులు ,నోటుబుక్కులు, యూనిఫాంలు సంబంధిత పాఠశాలలకు చేరాయని తెలిపారు.

నూతన విద్యా సంవత్సరం ఆరంభ వేడుకలు నిర్వహించాలని, తల్లి తండ్రుల సమావేశం నిర్వహించాలని, వారి సమక్షంలో ప్రభుత్వం కల్పించే సదుపాయాలను, ఉచిత పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్కులు విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

గురువారం, జూన్ 12, 2025

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి (వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ప్రముఖ సింగర్ మంగ్లీ బర్త్డే వేడుకల్లో గంజాయి కలకలం 9 మందికి గంజాయి పాజిటివ్






- చేవెళ్ల త్రిపుర రిసార్ట్ లో నిర్వహించిన పార్టీలో పలువురు డ్రగ్స్ పార్టీ
- పార్టీ లో భారీగా విదేశీ మద్యం స్వాధీనం

**పద్మక్రాంతి,జూన్ 11 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

ప్రముఖ ఫోక్ సింగర్ మంగ్లీ బర్త్ డే సందర్భంగా పలువురు స్నేహితులకు నషా పార్టీ ఏర్పాటు చేసిన బర్త్డే పార్టీ వేడుకల్లో గంజాయి కలకలం రేపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గేట్ సమీపంలో ఉన్న త్రిపుర రిసోర్ట్స్ యందు ఎస్ ఓ టి స్థానిక పోలీసులు మంగళవారం అర్ధరాత్రి రెండు గంటల తర్వాత దాడులు చేపట్టారు. చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్ట్స్ లో అర్ధరాత్రి సింగర్ మంగ్లీ బర్తడే వేడుకలు నిర్వహించారు. పోలీసులు అర్ధరాత్రి జరిపిన ఈ దాడుల్లో దాదాపు 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ రావడంతో అధికారులు ఎన్ డిపిఎస్ యాక్ట్, సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.మంగ్లీ బర్త్డే వేడుకల్లో 48 మంది వరకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినిమా ఇండస్ట్రీ వాళ్లు ఉన్నట్లు సమాచారం. పోలీసులకు పట్టుబడిన 48 మందిలో 9 మంది మహిళలు కూడా పట్టుబడ్డారు. అదేవిధంగా పలువురికి డ్రగ్స్ పరీక్షలు ఎక్సైజ్ పోలీసులు నిర్వహించారు. ఈ బర్తడే వేడుకల్లో ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి లిక్కర్ అనుమతులు లేకుండా మద్యం, స్థానిక పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా డిజె సౌండ్ ఉపయోగించినందుకు నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసులు జరిపిన ఈ దాడిలో విదేశీ మద్యం సైతం ఉన్నట్లు గుర్తించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటన పై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫోక్ సింగర్ మంగ్లీ, రిసోర్స్ మేనేజర్ శివరామకృష్ణ, దామోదర్ రెడ్డి, డీజే నిర్వాహకులపై కేసులు

రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్



నిబంధనలకు విరుద్ధంగా ఎక్సైజ్ శాఖ నుంచి లిక్కర్ పర్మిషన్ లేకుండా లిక్కర్ సరఫరా చేసినందుకు గాను ఫోక్ సింగర్ మంగ్లీ పై, ఎక్సైజ్ శాఖ నుంచి లిక్కర్ పర్మిషన్ లేకుండా, స్థానిక పోలీసుల నుంచి డీజే పర్మిషన్ లేకుండా ఈవెంట్ నడిపిస్తున్నందుకుగాను త్రిపుర రిసార్ట్స్ మేనేజర్ శివరామకృష్ణ, గంజాయి పాజిటివ్ వచ్చిన దామోదర్ రెడ్డి, డీజే ఆపరేట్ చేస్తున్న మేఘరాజు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ మీడియాతో వెల్లడించారు. ఈ కేసులో నలుగురు ముద్దాయిలుగా ఉన్నందున ఈ నలుగురికి నోటీసులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

# పాఠశాలల పునః ప్రారంభోత్సవాన్ని పండగలా జరుపుకోవాలి.

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**వికారాబాద్, జూన్ 11, (పద్మక్రాంతి ప్రతినిధి):**

జిల్లాలో పాఠశాలల పునః ప్రారంభోత్సవాన్ని పండగలా జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బడి బాట, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పాఠశాలల పునః ప్రారంభోత్సవ సందర్భంగా చేపట్టాల్సిన అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయు లతో జూమ్ ద్వారా పాఠశాలల్లోని ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో, గదుల పైన నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉండటంతో దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మరమ్మతు పనులు, కిచెన్ షెడ్ల నిర్మాణాలకు ప్రతిపాదన లు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో ట్యాంకులను క్లోరినేషన్ చేసి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో బియ్యాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన బియ్యాన్ని మాత్రమే వాడుకోవాలని అధికారులకు సూచించారు. బియ్యంలో ఏదైనా లోపం ఉంటే తిరిగి ఇచ్చేసి మంచి బియ్యంను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.




**బడి ఈడు పిల్లలందరూ బడుల్లో చేర్పించాలి : జిల్లా కలెక్టర్.**

బడి ఈడు పిల్లలందరిని పాఠశాలల్లో చేర్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరు సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడిలో చేర్చుకోవాలని, ఆరు సంవత్సరాలు దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా దానికి అనుగుణంగా విద్యా బోధన సాగే విధంగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పాఠశాలలను సందర్శించి తనిఖీల నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డిఆర్డిఓ శ్రీనివాస్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ జయసుధ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సార్ వికారాబాద్ జిల్లాను ఏక్ బార్ దేఖో.

## సొంత జిల్లాను పట్టించుకోండి స్పీకర్ సార్.

## అధ్వానంగా శంకర్ పల్లి, మోమిన్ పేట్ రోడ్డు.

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

**వికారాబాద్, జూన్ 11,(పద్మక్రాంతి ప్రతినిధి):**





హైదరాబాద్ నుంచి లంగర్ హౌస్ మీదుగా శంకర్ పల్లి వికారాబాద్ వెళ్ళే రహదారులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ సారి దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడ పట్టించుకోవాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. హైదరాబాద్ నుంచి పంచలింగాల్, బంటారం ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇది. లంగర్ హౌస్, శంకర్ పల్లి మీదుగా మోమిన్ పేట్ వైపు వెళుతుంది. శంకర్ పల్లి నుంచి మోమిన్ పేట్ వరకు 30 కిలోమీటర్ల పొడవుంది. శంకర్ పల్లి నుంచి వికారాబాద్ వెళ్ళడానికి కూడా ఇదే ప్రధాన రహదారి. సగం వరకు హెచ్ఎండిఏ పరిధిలో ఉంటుంది. అయినా దీని పరిస్థితి అధ్వానం. శంకర్ పల్లి నుంచి లక్ష్మారెడ్డి గూడ గేటు సమీపం వరకు ఇటీవలే రోడ్డు నిర్మాణం జరిగింది. అక్కడినుండి మోమిన్ పేట్ వరకు సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణం నరకాన్ని చూపిస్తుంది. ఈ రహదారిపై పాలకులు ఎప్పటికప్పుడు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తు వస్తున్నారు. రోడ్డు వెడల్పు అవుతుందని, అందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు కూడా వచ్చాయని, సంవత్సరాల పాటు ఊరిస్తున్నారు. చీమలదరి, దేవరంపల్లి, మోమిన్ పేట్ చిలుక వాగుపై బ్రిడ్జిలు నిర్మించి వదిలేశారు. ఈ రోడ్డు నిర్మించి చాలాకాలం అవుతున్నందున, గుంతల మయంగా మారింది. ఈ రోడ్డుపై కొత్తగా వచ్చేవారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. మోమిన్ పేట్ నంది వాగుపై నిర్మించిన పురాతన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. వర్షాకాలం వస్తే ఆ వంతెనపై నుంచి నీళ్లు ప్రమాదకరంగా పారుతాయి. దీంతో పోలీసులు ఇరువైపులా కాపలాగా ఉండి రాకపోకలను నిలిపివేస్తారు. కావున దానిని పునర్ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాలకుల నిర్లక్ష్యానికి గడచిన ఐదు,ఆరు సంవత్సరాలలో జరిగిన ప్రమాదాలలో పలువురు మరణించారు. అయినా పాలకులు ఏమాత్రం స్పందించకపోవడం విష్మయానికి గురిచేస్తుంది.

**ఇప్పటికైనా నిర్మాణం జరిగేనా?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికారాబాద్ నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర శాసనసభాపతిగా బాధ్యతలు చేపట్టారు. దీంతో ఈ రోడ్డు సమస్యకు పరిష్కారం దొరుకుతుందని స్థానిక ప్రజల ఆశించారు. ఏడాదిన్నర గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండడంతో ప్రజల్లో తిరిగి నిరాశ అలుముకుంది. హైదరాబాద్ నుంచి వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్ పేట్, మర్పల్లి మండలాలకు వెళ్లాలంటే స్పీకర్ ఇదే దారిలో రావాల్సి ఉంటుంది. స్వయానా అతనే ప్రయాణం చేస్తున్నప్పటికీ, ఈ రహదారి గురించి పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. శాసన సభాపతిగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడిగా తన నియోజకవర్గంలోని సమస్యను పరిష్కరించడం అతనికి ఓ లెక్క కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అతను దృష్టి పెడితే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, ఇప్పటికైనా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ రోడ్డు నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**కుంటుబడుతున్న అభివృద్ధి.**

వికారాబాద్ నియోజకవర్గానికి రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతోనే అభివృద్ధి కుంటుపడుతుందని ఎప్పటినుండో ప్రజల్లో అనుమానం ఉంది. శంకర్ పల్లి నుంచి వెళ్లే ఈ రోడ్డు కూడా అధ్వానంగా ఉండడంతో నవాబ్ పేట్, మోమిన్ పేట్, మర్పల్లి మండలాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని చెప్పాలి. సాధారణ పద్ధతుల్లో కొంతమేర మెరుగుగా ఉన్నప్పటికీ, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర పెట్టుబడిదారులు రోడ్డు సరిగ్గా లేకపోవడం తోనే ఈ ప్రాంతానికి రావడం లేదని విమర్శలు ఎదురవుతున్నాయి. వికారాబాద్ జిల్లా కేంద్రం అయినప్పటికీ, హైదరాబాదు నుంచి ఆ నియోజకవర్గానికి రావడానికి రోడ్డు మార్గం ఇప్పటికీ అంతంత మాత్రమే ఉంది. కాబట్టి ఇప్పటికైనా ప్రసాద్ కుమార్ వీటిపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల మాటే

## విల్లాలు, ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి

## ఏసిబి సోదాల్లో భారీగా బయటపడ్డ ఆస్తులు

**హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):**

నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసం, కార్యాలయం, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు. కళ్లు చెదిరిపోయేలా ఆస్తులు ఉన్నట్లు తేలింది. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ నిర్ధరించింది. దీంతో నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు.వీటి విలువ కోట్లల్లో ఉంటుంది. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ప్లాట్లు-, అమీర్‌పేటలో వాణిజ్య భవనం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టు తేలింది. బహిరంగ మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ రూ.వందల కోట్లు- ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. శ్రీధర్ ఎస్‌ఆర్‌ఎస్పీ డివిజన్-8లో ఈఈగా పని చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

# సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

# తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్,జూన్11(పద్మక్రాంతి):**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

# రఘువంశీ హత్యను అంగీకరించిన సోనమ్

## మా సోదరిని ఉరి తీయండన్న సోదరుడు

## రఘువంశీ కుటుంబాన్ని క్షమాపణలు కోరిన గోవింద్

**ఇండోర్,జూన్11(పద్మక్రాంతి):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించానని సోనమ్ అంగీకరించినట్టు సమాచారం. తన భర్త హత్యలో తన ప్రమేయం ఉన్నట్టు సోనమ్ అంగీకరించిందని సిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోనమ్ సోదరుడు గోవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన సోదరే ఈ హత్య చేసినట్టు తాను నమ్ముతున్నానని, ఆమెను ఉరి తీయాలని గోవింద్ వ్యాఖ్యానించాడు

రాజా రఘువంశీ కుటుంబ సభ్యులను కలుసుకున్న గోవింద్ వారిని ఓదార్చాడు. వారికి క్షమాపణలు తెలియజేశాడు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను చూస్తుంటే రాజా రఘువంశీ హత్యలో తన సోదరి ప్రమేయం ఉన్నట్టు అర్థమవుతోందని, ఆమెతో తమ కుటుంబం సంబంధాలు తెంచుకుందని గోవింద్ అన్నాడు. ఈ కేసులో నిందితులుగా ఉన్న వాళ్లందరూ సోనమ్ స్నేహితుడు రాజ్ కుశ్వాహాకు తెలిసిన వాళ్లే అని గోవింద్ ధ్రువీకరించాడు. ఈ కేసులో దోషిగా తేలితే తమ సోదరిని ఉరి తీయాలని గోవింద్ అన్నాడు.

కాగా, రాజా రఘువంశీ కేసులో నిందితులందరినీ పోలీసులు బుధవారం షిల్లాంగ్ తీసుకెళ్లారు. అక్కడ సిట్ బృందం వీరిని విచారించింది. వారి ఎదుట సోనమ్ తన నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. దీంతో మెజిస్ట్రేట్ ఎదుట సోనమ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని, దానిని వీడియో టేప్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు. సోనమ్ వాంగ్మూలం ఆధారంగా ఈ కేసు దాదాపు కొలిక్కివచ్చేలాగ కనిపిస్తోంది.

మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలైన రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ విచారణ సందర్భంగా తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించినట్లు విచారణ సందర్భంగా మేఘాలయా పోలీసులు ఎదుట సోనమ్ ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో ఆమె వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ఎదుట రికార్డ్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా

## ▪ రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్



ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ – త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ– సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు– తెలుస్తోంది.



అట్లీ– సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస–్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

# ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్




ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది.
పవన్‌కల్యాణ్‌తో పాటు– ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు– సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్–, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్
ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది.
పవన్‌కల్యాణ్‌తో పాటు– ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు– సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్–, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.

# ఎన్టీఆర్‌లో ఏదో తెలియని ఆకర్షణ ఉంది

## కాస్ట్యూమ్స్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా



జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ కలసి నటించిన 'వార్ 2' చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్‌తో అంచనాలు అమాంతం పెరిగాయి. సినిమాలో ఎన్టీఆర్ లుక్, స్టైలింగ్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. 'వార్ 2' చిత్రానికి అనైతా ష్రాఫ్ అడజానియా కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సినిమాలో ఆయన లుక్, ఇతర విషయాల గురించి అనైతా వివరిస్తూ 'ఎన్టీఆర్‌తో తొలిసారిగా కలసి పనిచేయడం ఆనందంగా అనిపించింది. ఆయన సెట్స్‌లోకి ఎంట్రీ– ఇస్తే ఆ ఎనర్జీ అందరిలోకి ప్రవేశిస్తుంది. ఆయనలో ఏదో తెలియని ఆకర్షణ శక్తి ఉంది. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆయన ఎంతో ఉల్లాసంగా ఉంచుతారు. 'వార్ 2'లో ఆయన పోషిస్తున్న పాత్రలో ఎన్నో రకాల లేయర్స్ ఉంటాయి. అందుకే చాలా లుక్స్ డిజైన్ చేశాం. ఆయన పాత్ర స్వభావాన్ని ప్రతిబింబించేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాం. ఓ లక్ష్యంతో పని చేసే మానవ యంత్రంలా ఆయన్ని చూపించే ప్రయత్నం చేశాం' అన్నారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఆదిత్య చోప్రా 'వార్ 2' చిత్రాన్ని నిర్మించారు.




# కుబేర నుంచి డుండుం పాట విడుదల

నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ–జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు– సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు–ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు–ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.



# న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'

యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'.ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సయారా' టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యా న్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. 'ప్రేమ పాట ల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టు–కొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్‌లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిసా–్తయి. సయారా –టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా 'బర్బాద్'ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాము'అని అన్నారు. ఈ మూవీని జూలై 18న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.